

ప్రజాశక్తి
శనివారం 20 జులై 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





వీఎస్‌యు ఇన్‌ఛార్జి ఉపకులపతిగా విజయభాస్కరరావు బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న విజయ భాస్కరరావు

ప్రజాశక్తి - వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి ఉపకులపతిగా ఆచార్య ఎస్.విజయభాస్కరరావు శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డాక్టర్ కె సునీత శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది కూడా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయ భాస్కరరావు మాట్లాడుతూ అన్ని శాఖలను, ఆధునాతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని సందర్శించారు. అనంతరం అందులో ఉన్న పుస్తకాలను గురించి ఆధునాతన పరికరాలు ఉపయోగించే తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయ సర్వతోముఖాభి వద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

రొట్టెల పండుగకు వర్షం దెబ్బ..!

రొట్టెల పండుగ మూడో రోజు భక్తులు భారీగా తగ్గారు. రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారు పెద్దగా కనిపించలేదు. శుక్రవారం సాయంత్రం భక్తుల తాకిడి కనిపించింది. మంత్రులు, టిడిపి నేతల హడావుడి ఎక్కువగా కనిపించింది. దర్గాకు వెళ్లే రోడ్డు కాస్త పలుచుగా కనిపించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్సువల్‌గా భక్తులతో మాట్లాడారు. ధర్గా అభివృద్ధికి తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు చెప్పారు. రూ 5 కోట్లు మంజూరు చేశారు. వర్షాలు కురుస్తుండడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. టెంట్లు లేకపోవడంతో వర్షంలోనే తడుచూ అక్కడక్కడా తలదాచుకున్నారు..

- భారీగా తగ్గిన భక్తులు
- టెంట్లు లేక అవస్థలు
- జాతీయ పండుగగా రొట్టెల పండగ
- రూ 5 .కోట్లు విడుదల
- వర్చువల్‌గా భక్తులతో మాట్లాడిన సిఎం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :రొట్టెల పండుగ మూడో రోజు వర్షం దెబ్బతో భక్తులు భారీగా తగ్గారు. అధికారులు మంచి ఏర్పాట్లు చేసినా గతంతో పోల్చుకుంటే భక్తులు తగ్గారు. ఇతర ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండడంతో ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చే భక్తులు పెద్దగా రాలేదు. ప్రతి ఏడాది విఐపిలు భారీగా వచ్చేవారు. ఈ ఏడాది జిల్లా మంత్రులు ఇద్దరు పి. నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి మాత్రమే కనిపించారు. ఇతర మంత్రులు సైతం ఎవ్వరూ రాలేదు. శుక్రవారం ఉదయం నుంచి దర్గాకు వెళ్లే రోడ్లు ఖాళీగా కనిపించాయి. మధ్యాహ్నం కొంత జనం కనిపించినా సాయంత్రం వర్షం వచ్చింది. భక్తులు ఇబ్బందులు పడ్డారు. అధికారులు ఏర్పాటుచేసిన టెంట్లు సరిపోకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి తలదాచుకున్నారు. టిడిపి నేతలు హడావుడే ఎక్కువ కనిపించింది. ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు వర్చువల్‌గా పండుగకు వచ్చిన భక్తులతో మాట్లాడారు. రొట్టెల పండుగకు జాతీయ స్థాయి పండుగగా గుర్తింపు తీసుకొస్తామని ముఖ్యమంత్రి అన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు వందల ఏళ్ల ఘన చరిత్ర ఉందని, భక్తుల అపార నమ్మకం, ప్రగాఢ విశ్వాసానికి నిదర్శనంగా రొట్టెల పండగ నిర్వహించడం తరతరాలుగా వస్తుందన్నారు. ముందుగా 2014 నుంచి 2019 వరకు తమ ప్రభుత్వ హయాంలో దర్గాలో చేపట్టిన పలు అభివద్ధి పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ సిఎంకు వివరించారు. రొట్టెల పండుగకు భారీగా భక్తులు విచ్చేస్తారని, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో దర్గా అభివద్ధికి తమ వంతు సహకారం అందించాలని ముఖ్యమంత్రిని మంత్రి నారాయణ కోరారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ కొన్ని వందల ఏళ్ల కిందట 12 మంది అమరవీరులు ఈ పవిత్ర పుణ్యస్థలంలో ప్రాణ త్యాగాలు చేశారని, ఆ వీరుల సమాధులు ఇక్కడ బారా షహీదులుగా ఏర్పాటయ్యాయని చెప్పారు. అప్పటి ఆర్కాట్ నవాబు తన భార్యకు ఆరోగ్యం బాగా లేనప్పుడు ఇక్కడ సమాధుల నుంచి మట్టిని తీసుకెళ్లి పూయగా ఆమె ఆరోగ్యం నయమైందని, అప్పుడు ఆయన ఒక రొట్టెను తీసుకొచ్చి పంచడంతో నాటి నుంచి రొట్టెల పండగ ప్రారం భమైనట్లు దర్గా ఔన్నత్యాన్ని ముఖ్య మంత్రి భక్తులతో పంచు కున్నారు. భవిష్యత్తులో ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌గా రొట్టెల పండుగను నిర్వహించేందుకు అన్ని విధాలా కషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం రొట్టెలు పట్టుకున్న ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలని, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. రొట్టెల పండుగ నిర్వహించే బారాషహీద్ దర్గాలో ప్రార్థనల నిర్మాణాలకు రూ. 5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పండుగలో పాల్గొనే భక్తులకు సిఎం శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్షేత్రానికి ఉన్న పవిత్రత, శక్తి కారణంగా ఏడాదికి 10 నుంచి 15 లక్షల మంది రొట్టెల పండుగకు వస్తారని తెలిపారు. కేవలం ముస్లిం సోదరులే కాకుండా....హిందువులు కూడా రొట్టెలు మార్చుకుని తమ కోరికలు నెరవేర్చుకుంటారని అన్నారు. దేవుడిపై నమ్మకంతో ప్రపంచం నడుస్తుందని...ఆ నమ్మకాలను, ఆచారాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. రాకెట్ ప్రయోగాలు చేసే శాస్త్ర వేత్తలు కూడా ముందు రోజు వెళ్లి దేవుడికి దండం పెట్టుకుని తమ ప్రయత్నం విజయవంతం అయ్యేలా చూడాలని కోరుకుంటారని...అదే నమ్మకం అని పేర్కొన్నారు. ఈ కారణంగానే లక్షల మంది ఎంతో నమ్మకంగా జరుపుకునే రొట్టెల పండుగను 2014లో రాష్ట్ర పండుగగా ప్రకటించామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వ హయాంలో దర్గాను, స్వర్ణాల చెరువును అభివద్ధి చేశామని చెప్పారు. ప్రస్తుతం ప్రార్ధనా మందిరం నిర్మాణం నిలిచిపోయిందని మంత్రి నారాయణ సిఎం దష్టికి తీసుకురాగా దాని కోసం రూ. 5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సిఎంప్రకటించారు. మంత్రులు, ఎంఎల్ఎలు రొట్టెలు పంచుతున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమకు కావాల్సిన రొట్టెలను తీసుకున్నారు. పండుగ కార్యక్రమంలో మంత్రి పి. నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కలెక్టర్ ఒ. ఆనంద్, ఎస్‌పి కృష్ణకాంత్ పాల్గొన్నారు.



భక్తులు హాజరైన దృ:శ్యం



రొట్టెలు మార్చుకుంటున్న మంత్రి పి నారాయణ, ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి



దర్గా వద్ద పలుచగా ఉన్న జనం

బీడీ కార్మికులకు మొబైల్ వైద్యసేవలందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలోని బీడీ కార్మికులకు మొబైల్ వైద్యసేవ లందించేందుకు బీడీ కార్మికుల సంక్షేమ వైద్యశాల చర్యలు తీసుకోవాలని బీడీ కార్మికుల జిల్లా యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. శుక్రవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని బీడీ కార్మికుల సంక్షేమ వైద్యశాల డాక్టర్ అర్జున్‌ను కలిసిన నాయకులు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. బీడీ కార్మికులు వర్కుషాపులలో పలు రకాల వ్యాధులకు గురయ్యే ప్రమాదముందని, ఈ నేపథ్యంలో జిల్లాలోని బీడీ కాలనీలకు మొబైల్ వైద్యసేవలందించే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు. డెడిపోయి ఉన్న వాహనాన్ని వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. తెలంగాణలో ఉన్న ఆంధ్రప్రదేశ్ బీడీ కార్మికుల సంక్షేమ బోర్డు కార్యాలయాన్ని ఏపీకే మార్పించాలన్నారు. కార్మికులకు వారిపిల్లలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ శంషాద్ , సిఐటియు నాయకులు షేక్ షబ్బీర్ ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

లైంగిక వేధింపుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

లైంగిక వేధింపుల నివారణకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలపై మహిళలు, విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా స్త్రీ, శిశుసంరక్షణాధికారి బి. హైనా సుజన్ సూచించారు. శుక్రవారం స్థానిక నారాయణ డెంటల్ హాస్పిటల్ లోని "షి" కమిటీ ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల-రక్షణ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా స్త్రీ, శిశు సంరక్షణాధికారి బి. హైనా సుజన్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సమత హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళా ఉద్యోగులు సమాజంలో తమకు ఎదురైయ్యే లైంగిక వేధింపులను అధిగమించేందుకు ప్రభుత్వం కొన్ని చట్టాలను రూపొందించి అమలు చేస్తుందన్నారు. అటువంటి చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా లైంగిక వేధింపులను ఎదుర్కోవచ్చున్నారు. లైంగిక వేధింపుల నిరోధానికి సంస్థలు మరింత కషి చేయాల్సిన అవసరముందని పిలుపు నిచ్చారు. నారాయణ డెంటల్ కాలేజీ "షి" కమిటీ ద్వారా అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం అభినంధనీ యమన్నారు. ఈ సమావేశంలో నారాయణ డెంటల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్ రేజీనాల్డ్, డీన్ డాక్టర్.శివకుమార్, షి కమిటీ చైర్మెన్ డాక్టర్ వందన రఘునాథ్, నారాయణ డెంటల్ కాలేజీ హాస్పిటల్ సిబ్బంది, వైద్య విద్యార్థులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న సుజన్

హాస్టళ్లలో ఎంఎల్‌సి తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు : కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని బిసి, ఎస్‌సి హాస్టళ్లను శుక్రవారం టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హాస్టల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థుల కు దుప్పట్లు, బెడ్, దిండ్లు అందజేశారు. హాస్టల్లో విద్యుత్ దీపాలు, ఫ్యాన్‌లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యపై ప్రత్యేక దష్టి సారించారన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్

టిడిపిలోకి కర్లపాలెం సర్పంచ్

ఎంఎల్‌ఎ సమక్షంలో పార్టీలోకి 36 కుటుంబాలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో వైసిపికి కంచుకోట అయిన గుడ్లూరు మండలం సాలిపేట పంచాయతీ కర్లపాలెం గ్రామం నుంచి టిడిపిలోకి వలసలు మొదలయ్యాయి. వైసిపి మద్దతుతో సర్పంచ్ గా ఎన్నికైన చాపల రమణయ్య సహా 36 కుటుంబాల వారు శుక్రవారం కందుకూరులోని టిడిపి కార్యాల యంలో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండు వాలు కప్పుకున్నారు. సర్పంచ్ చాపల రమణ య్యతో పాటు గ్రామపెద్ద చాపల మీరయ్య, లంకె సుబ్బారావు, చాపల శ్రీనివాసులు, పిన్ని వెంకటశేషయ్య, ఐలా వరప్రసాద్, వల్లభుని వెంకటశేషయ్య, పిన్ని శ్రీనివాసులు, చాపల వెంకటేశ్వర్లు, చాపల నరసింహం, ఇంకా పలు కుటుంబాలవారు టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విధానాలు నచ్చి టిడిపిలో చేరుతున్నామని, ఆయన ఆధ్వర్యంలో కందుకూరు నియోజ కవర్గం పూర్తిగా అభివద్ధి చెందుతుందన్న నమ్మకం ఏర్పడిందని సర్పంచ్ రమ ణయ్య తెలిపారు. గ్రామస్తుల్లో మార్పు రావడం సంతోషంగా ఉందని, కర్లపాలెం గ్రామ అభివృద్ధికి సహకారమిస్తానని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.



ఎంఎల్‌ఎ ఇంటూరి సమక్షంలో టిడిపిలో చేరిన కర్లపాలెం సర్పంచ్,తదితరులు

విద్యా సామగ్రి పంపిణీ


ప్రజాశక్తి-కందుకూరు :వెంకట్రాదిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, పరిక్షల అట్టలు, వాటర్ బాటిల్స్, ఐరన్ టేబుల్ తదితర వస్తువుల బహూకరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డిఇఒ ఎంవివి ప్రసాదరావు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎం. నరసింహమూర్తి, సిఆర్‌పి రమణారెడ్డి, యుటియఫ్ నాయకులు.పి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, ఎస్‌టియు నాయకులు గద్ద గుంట వేంకటేశ్వర్లు, ఎపిటి యఫ్ నాయకులు ఎ వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ నాయకులు చిత్తారు వేంకటేశ్వర్లు, బిటిఎ నాయకులు ఎస్‌కె. అబ్దుల్లా, పిసి. చైర్మన్, వైస్ చైర్మన్ , పేరెంట్స్, హెచ్‌ఎం పద్మజ, సహోపాధ్యాయారాలు ఎస్ రాధ పాల్గొన్నారు. ఇంకా దాతలు .జి మాల్యాద్రి,కె రాజగోపాల్, సంధ్య వేణు,మురళీ ఉన్నారు.



విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేస్తున్న ప్రసాద్‌రావు

ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త , హెడ్ డాక్టర్ జి. ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో కషి విజ్ఞాన కేంద్రాల 50 ఏళ్ల స్వర్ణోత్సవ వేడుకలు రైతులు, రైతు మహిళలు, యువత మధ్యలో జరుపుకున్నారు. దేశంలో మొట్టమొదటి కషి విజ్ఞాన కేంద్రం 1974 సంవత్సరంలో పుదుచెర్రి లో ప్రారంభి ంచబడి నేటికీ 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా కందుకూరు కెవికెలో వేడుకలు జరుపుకున్నారు. 1974 లో ఒక కెవికతో ప్రారంబించబడి ప్రస్తుతం దేశంలో 740 కెవికెలు దాదాపు 10 కోట్లమంది రైతులకు సలహాలు, సూచనలు ఇస్తూ, ప్రదర్శనా క్షేత్రాలు, శిక్షణా కార్యక్ర మాలు, విధాన ప్రదర్శనలు, రోగనిర్ధారణ సందర్శనల ద్వారా, వ్యవసాయంలో ఉపాది అవకాశాల కల్పన ద్వారా ఉత్పత్తి, ఉత్పాధకత ను పెంచి తద్వారా నికర ఆధాయన్ని పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.వెంకటేష్, డా.జ్యోతి, డా. శ్రీరంగ, మాయాంక్, వివేక్ , డాక్టర్ నీహారిక పాల్గొన్నారు.




వేడుకల్లో పాల్గొన్న రైతులు

'ఆధార్' కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి : ఇంటూరి

ప్రజాశక్తి - లింగసముద్రం

ఎంఎల్‌ఎగా ఎన్నికైన వెంటనే ఎస్‌టి యానాదుల సమస్యల పరిష్కారంపై ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపారు.మండలంలోని పెదపవని పంచాయతీలోని ఎస్టీ కాలనీలో శుక్రవారం ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయించి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఎన్నికలకు ముందు ఇంటింటి ప్రచార సందర్భంగా తమలో చాలా మందికి ఆధార్ కార్డులు లేవని, దానివల్ల ప్రభుత్వ పథకాలు అందడం లేదని, పలువురు ఎస్‌టిసిలు నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వారి ఇబ్బందులపై సబ్ కలెక్టర్ తో చర్చించి, పెదపవనిలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించారు. ఎస్టీలతో పాటు, మండలంలోని పలు గ్రామాల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. జనన ధ్రువీకరణ పత్రం లేని వారి నుంచి అర్జీలు స్వీకరిస్తామని, వారికి త్వరలో ఆధార్ సౌకర్యం కల్పిస్తామని అధికారులు తెలిపారు. ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపిఆరు. పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇలాంటి సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఆధార్ కార్డులు,ఇతర సర్టిఫికెట్లను ఆయన చేతుల మీదుగా అందజేశారు తహసిల్దార్ శ్రీచరణ్, ఎంపిడిఒ కట్టా శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, మాజీ ఎంపీపీ కేపి నరసింహారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు అడప రంగయ్య, వేణుగోపాల స్వామి దేవా లయం చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు గనిపినేని నరసింహారావు, షేక్ రఫీ కరిముల్లా, ధనుము మధు, జనసేన నాయకులు కోటుపల్లి దినేష్, మ నోహర్, మేదరమెట్లపాలెం టిడిపి అధ్యక్షులు కూరపాటి విజయభాస్కర్ పాల్గొన్నారు.



ఆధార్ కార్డు అందజేస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

సామాజిక సేవా కార్యక్రమాలకు 'అదాని ఫౌండేషన్' కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సామజిక సేవకు అదాని ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆదాని ఫౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్. అభిషేక్ లఖ్టాకియా పేర్కొన్నారు. శుక్రవారం ఆ యన సదరన్ రీజియన్ సిఎస్ఆర్ హెడ్ డాక్టర్ అనిల్ బాలకష్ణన్‌తో కలిసి అదానీ ఫౌండేషన్‌కు చెందిన కష్ణ పట్నం సైట్‌ను సందర్శించారు. ఆదాని ఫౌండేషన్ సిఇఒ ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో చేసిన పనులను పరిశీలించారు. కష్ణపట్నం గ్రామ పంచాయితీ లోని రామ్‌నగర్, ఆర్కాట్‌పాలెం, కష్ణపట్నం గ్రామాల లో డాక్టర్ అభిషేక్ లఖటకియా, డాక్టర్ అనిల్ బాలకష్ణ న్ నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఒ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. సీఈఓ కాపులతో మా ట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం అదాని ఫౌండేషన్ విద్యార్థులకు మ ధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేయడానికి మహిళా బృందం నిర్వహిస్తున్న సెంట్రల్ కిచెన్‌ను డాక్టర్ అభిషేక్ లఖ టాకియాతో కలిసి డాక్టర్ అనిల్ బాలకష్ణన్ ప్రారంభిం చారు. ముత్తుకూరులోని అదాని విద్యా మంది ర్, ఇఎం పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపా ల్ జె. శ్రీనివాస్రావు, అదానీ జూనియర్ కళాశాల, పాఠశా లలను డాక్టర్ అభిషేక్, డాక్టర్ అనిల్ పరిశీలించి పాఠశాల తీరు బాగుందని అభి నందించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ఆర్వో వాటర్ ప్లాంట్ సౌకర్యాన్ని, అంగ న్‌వాడీ సెంటర్, అదానీ చికిత్సశాలను వారు సందర్శించారు. అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యం లోని ఆదాని స్కిల్ డెవల ప్‌మెంట్ సెంటర్ ను పరిశీలించారు. అదానీ వరల్డ్ స్కూల్‌ను సందర్శించారు. వరల్డ్ స్కూల్ ప్రాధాన్యతను ప్రిన్సిపల్ సత్యనా రాయణ వారికి వివరించారు. ఆదాని కష్ణప ట్నం పోర్ట్ సిఇఒ జగదీష్ పటేల్, రాజేష్ రంజన్, వేణు గోపాల్, జి వే ణుగోపాల్, కె. మత్యుంజయ రామ్, వెంక టేష్ భాస్కర్ ఉన్నారు.



రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి : జనసేన

ప్రజాశక్తి-నెల్లూరు : కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆకాంక్షించారు. శుక్రవారం జనసేన నగర కమిటీ ఆధ్వర్యంలో బారాషాహిద్ దర్గా ప్రాంతంలో రొట్టెల పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ డిప్యూటీ సిఎం కావడం, రాష్ట్రంలో పోటీ చేసిన 21 శాసనసభా స్థానాల్లో తిరుగులేని విజయం సాధించడం, రెండు పార్లమెంట్ స్థానాలు దక్కించుకోవడమే కాకుండా శాసనమండలిలో జనసేన అభ్యర్థికం స్థానం లభించడం వంటి వరుస విజయాలు పార్టీ సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో ఈ ఆలయాన్ని సందర్శించామన్నారు. జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి, కోవూరు నియోజకవర్గ ఇన్చార్జి చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి, అజయ్ బాబు, నగర డివిజన్ ఇంచార్జిలు శ్రీకాంత్, అనుదీప్ , సూరి , కన్న , షకీర్ , ఉదయ్ కిరణ్ , నాగూర్ ఉన్నారు.



దర్గాను సందర్శించిన జనసేన నేతలు

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

పెన్షనర్ల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, ఆ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం దృష్టి సారించిందని, ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది. శుక్రవారం భక్తవత్సలనగర్‌లోని పెన్షనర్స్ అసోసియేషన్ భవన్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అనంతరం సింహపురి దేహ సమర్పణ సంస్థ కన్వీనర్ విజయ మాట్లాడుతూ సంస్థ ఆశయాలను వివరించారు. పెన్షనర్లకు మెడికోవర్ వైద్యశాల యాజమాన్యం తమ సొంత ఖర్చుతో ఈసిజి, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ డాక్టరు షేక్ కాలేషా బాషా పాల్గొని ప్రసంగించారు.



బారాషాహీద్ దర్గాను అభివృద్ధి చేయాలి : ఆవాజ్

ప్రజాశక్తి-నెల్లూరు : రొట్టెల పండుగ సందర్భంలోనే గాక మిగతా సమయాల్లోనూ యాత్రికులు బారాషాహిద్ దర్గాను సందర్శిస్తారని, ఆ మేరకు ప్రభుత్వం తగిన విధంగా దర్గా అభివృద్ధకి కృషి చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్ కోరారు. ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం రొట్టెల పండుగు జరుగుతున్న నేపథ్యంలో బారాషాహీద్ దర్గా ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ యాత్రికులు బస చేసే ప్రాంతాలను, వ్యాపార కేంద్రాలు, రొట్టెలు పట్టుకునే చెరువు ప్రాంతాన్ని వారు పరిశీలించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు, వ్యాపారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏర్పాట్లు , వసతులు బాగున్నాయని యాత్రికులు నాయకుల ఎదుట వెలిబుచ్చారు. వర్షం వచ్చినపుడు కూడా తగినంత సదుపాయాలు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని తెలిపారు. ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఎం భాష, సయ్యద్ ఆన్సర్, సయ్యద్ సర్దార్, షేక్ నజీర్ భాష షేక్ మునీర్ బాషా, షేక్ బుఖారి, సభ్యులు అమీర్ బాషా ఉన్నారు.



యాత్రికులతో మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

24న దేవాలయ భూములకు వేలం

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని పెద్దపవనిలోని వేణుగోపాల స్వామి దేవస్థానం భూముల వేలంపాట ఈ నెల 24న ఉదయం 11 గంటలకి దేవస్థానం వద్ద నిర్వహిం చనున్నట్లు ఆలయ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు ,కార్యనిర్వహణ అధికారిణి అన్నమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేణుగోపాల స్వామి దేవస్థానానికి 60.94 ఎకరాల మెట్ట భూమి, మల్లేశ్వర స్వామికి 46.83 ఎకరాల మెట్ట భూమి ఉందని తెలిపారు. ఆ భూమి చిన్న పవని,పెద్దపవని, రాజువారి చింతలపాలెం, కొమ్మి గ్రామాల్లో ఉందని తెలిపారు. భూముల వేలంపాటలో పాల్గొనేవారు 5000 ధరావతు చెల్లించి పాల్గొన వచ్చు నని తెలిపారు. 2024 – 25 ఏడాదికి ఈ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కౌలు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

క్రాప్ కల్టివేటర్ రైట్ కార్డు (సిసిఆర్సి) విధానంపై కౌలు రై తులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసా య శాఖ అధికారి వి.వి శిరీష రాణి సూచిం చారు. శుక్రవారం మండలంలోని మాచర్ల వారిపాలెం, ఈ దూరు, వరకవిపూడి పంచాయతీలలో క్రాప్ సిసి ఆర్సి పై అవగాహన కార్యక్రమాలు జరిగాయి. శిరీష రాణి మాట్లాడుతూ కౌలు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కషి చేస్తోందని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కె. విద్యాసాగ ర్ రెడ్డి, స్వాతి, వైష్ణవి, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎంఎఒ శిరీష రాణి

వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి మహోత్సవం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని ఈదూరు మిట్టపాలెం ప్రాంతంలో వెలసి ఉన్న మహాలక్ష్మి అమ్మవారి మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవా రి మహోత్సవాలను తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని హంసవాహనంపై ఊరేగిం చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మోచర్ల మధు విజయసేన దంపతులు వ్యవహరించారు. మహాల క్ష్మి అమ్మవారి తిరునాళ్లను పురస్కరించుకొని హంసవా హ నాన్ని, అమ్మవారి గుడిని కనులుమి రుమిట్లు గొలిపే రంగురంగు విద్యు త్ దీపాలతో దేదీప్యమానంగా అలం కరించారు. ఈ సందర్భంగా పాటకచేరీలు, కో లాటం వంటి వివిద సాంస్కతిక కార్యక్రమాలు నిర్వ హించారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు

బారాషహీద్ దర్గాకు వ్చే యాత్రికుల సౌకర్యార్థం ఉచితంగా వైద్యసేవలం దించేందుకు దర్గా ఆవరణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ అన్నారు. శుక్రవారం బారాషాహిద్ దర్గాకు విచ్చేసిన ఆమె యాత్రికులకు రెడ్‌క్రాస్ సభ్యులు చేస్తున్న సేవలను పరిశీలించారు. పిఎంపి, ఆర్.యం.పి, కష్ట చైతన్య, డి.కె.డబ్ల్యూ.కాలేజీ స్టూడెంట్స్, రెడ్ క్రాస్ సిబ్బందిని అభినందించారు.



స్కీమ్ వర్కర్లపై కక్ష సాధింపు

చర్యలు మానుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని గ్రామాల్లో స్కీమ్ వర్కర్లుగా పని చేస్తున్న ఆశ, అంగన్‌వాడీ, వెలుగు విఒఎలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని అధికార పార్టీ నాయకులకు సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లను ఉద్యోగాల నుండి తొలగిస్తామని, బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటి పనులు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు తప్ప మంచి జరగదన్నారు. గత రెండు వారాల క్రితం బొమ్మవరం గ్రామ ఆశవర్కర్‌ను ప్రభుత్వం ఉద్యోగం నుండి తొలగించగా ఆమెకు ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ అండగా నిలిచి సమస్యను కలెక్టర్, డిఎంహెచ్‌ఒ దృష్టికి తీసుకెళ్లగా మరలా విధులకు హాజరవ్వచ్చని తెలిపారు. మండలంలో పని చేసే స్కీమ్ వర్కర్లపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేస్తే సిఐటియు చూస్తూ ఊరుకోదని ఎంత వరకు పోరాడటానికి సిద్ధమన్నారు. ఇలాంటి తప్పుడు చర్యలపై స్కీమ్ వర్కర్లందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని కోరారు.

అవార్డు గ్రహీతకు ఎంఎల్ఎ అభినందనలు

ప్రజాశక్తి-కావలి : గత 8 సంవత్సరాల నుండి కావలి పట్టణంలో టీం సేవియర్స్ నిర్వహిస్తున్న వివిధ సేవా, అవగాహన కార్యక్రమాలకు తనేనంటో ఆకర్షించాయని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. జీవిత తమిళనాడు రాష్ట్రంలోని ఊటిలో జాతీయ అవార్డు స్వీకరించిన నల్లిపోగు ప్రణీత్‌ను శాసనసభ్యులు తన నివాసానికి పిలిపించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీం సేవియర్స్ నిర్వహించే కార్యక్రమాలు హంగులు, ఆర్భాటాలకు దూరంగా, ప్రజలకు శ్రేయోదాయకంగా, ప్రేరణదాయకంగా ఉంటాయన్నారు. ప్రణీత్ జనసేనాని పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ సంస్థను ప్రారంభించడం అభినందనీయమన్నారు. టీం సేవియర్స్ తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో మెగా మెడికల్ క్యాంపులు పెట్టే ఆలోచన ఉందని, వాటి విజయవంతానికి కృషి చేయాలని టీం సేవియర్స్‌ను ఎంఎల్ఎ కోరారు. కార్యక్రమంలో కావలి జనసేన నాయకులు ఎంపి సిద్దుతో పాటు టీం సేవియర్స్ సభ్యులు మౌర్య, భార్గవ్, మణిదీప్, ఆకాశ్, కృష్ణవేణి, మేఘన, కరిష్మా, మోడరన్ ఐటిఐ కాలేజీ, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

హిందీ పాఠ్య పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త కార్యాలయంలో హిందీ ప్రాథమిక, మాధ్యమిక, రాష్ట్ర పరీక్షలకు ఉచిత శిక్షణ పొందుతున్న 20మంది విద్యార్థులకు నేడు సంయుక్త సేవాసంస్థ సభ్యులు ఎంవిఎన్ ప్రసాదరావు సహకారంతో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాఠ్య పుస్తకాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ సభ్యుల సహకారంతో రెండు నెలల నుంచి బాలికలకు ప్రతిరోజూ సాయంత్రం ఉచిత ట్యూషన్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత ట్యూషన్‌లో అన్ని సబ్జెక్టులతో పాటు హిందీ ప్రాథమిక, మాధ్యమిక, రాష్ట్ర, ఇలా హిందీలో ఉన్న 7రకాల పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 20మంది విద్యార్థినులకు అవసరమైన హిందీ పాఠ్య పుస్తకాలను సంస్థ సభ్యులు ఎమ్.వి.ఎన్. ప్రసాదరావు అందజేయడం సంతోషమని తెలిపారు. ఈ 20 మంది విద్యార్థినులకు పరీక్ష ఫీజును సంస్థ సభ్యులు జి.కళ్యాణి కట్టేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని తెలిపారు.

సంగం బ్యారేజీ పరిశీలన

ప్రజాశక్తి-సంగం : బ్యారేజీ వద్ద రొట్టెల పండుగ యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన రక్షణ చర్యలను ఆర్‌డిఒ మధులత పరిశీలించారు. యాత్రికులు బ్యారేజీలో దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎస్‌ఐ నాగార్జున రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గంధ మహోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సుల్తాన్ షాహిద్ దర్గాలో శుక్రవారం గంధ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాధులకు గంధాన్ని లేపనం చేసి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు. ఈ గంధ మహోత్సవంలో టిడిపి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజారెడ్డి, చంద్ర వెంకటసుబ్బ నాయుడు, పిటికల వెంకటేశ్వర్లు నాయుడు, మంగమ్మ, తుమ్మల కొండారెడ్డి, సునీత, నాయకులు మౌలాబీ, అస్మా, సాబ్జాన్, తదితరులున్నారు.

ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు ఆరోగ్యం సరిగా లేక చికిత్స పొంది, ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి గురువారం రాత్రి అల్లిగుంటపాలెంలోని వారి నివాసానికి వెళ్లి, ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తలు పాటించాలని కోరారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ చిన్నరాముడు పాలెంకు చెందిన తెలుగుదేశం నాయకులు కొండూరు రమేష్ అనుకోని ప్రమాదం కారణంగా తీవ్రంగా గాయపడి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎంఎల్ఎ ఆయనను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కావలి పట్టణంలోని 9వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మన్నూర్ తల్లిని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి గురువారం రాత్రి పరామర్శించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి

ప్రజాశక్తి-కావలి : పట్టణంలో సమస్యలుంటే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కావలి పురపాలక సంఘ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. స్థానిక పాతూరులోని 4వ వార్డులో శుక్రవారం పర్యటించారు. వార్డులో వివిధ ప్రాంతాలలో పారిశుధ్య, నీటి సరఫరా గురించి తెలుసుకొని ప్రజలతో ప్రభావం ఉన్నందున పారిశుధ్యం మెరుగుపరచాలని, కాలువలను సక్రమంగా శుభ్ర పరచాలని, అదేవిధంగా ప్రజలు వారి వార్డులో ఏ సమస్య ఉన్నా పురపాలక సంఘ కంట్రోల్ రూమ్ ఫోన్ 08626243706, 9963029494 నెంబర్లకు కాల్ చేసి సమస్య పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-కావలి : విద్యార్థి జయదరన్ మృతికి ఆత్మహత్యకు కారకులైన బాధ్యులను కఠినంగా శిక్షించాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు డిమాండ్ చేశారు. విద్యార్థి ఆత్మహత్యపై వారు స్పందిస్తూ, ప్రయివేట్, కార్పొరేట్ బడుల మధ్య ఆక్యాపోటీ పోటీ విద్యార్థులపై వేధింపులకు, చావులకు కారణమవుతున్నదని వాస్తవం నారాయణ ఒంటిమిట్ట స్కూల్లో చదవ తరగతి విద్యార్థి జయధర్ ఆత్మహత్య ఉదంతంతో రుజువైందన్నారు. స్కూల్ ఉపాధ్యాయులు యాజమాన్యం వేధింపులే తమ బిడ్డ ఆత్మహత్యకు కారణమంటూ జయధర్ తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారని వార్త ప్రజలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నదని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు ఆరోపించారు. విద్యార్థులలో భయాందోళనలను తొలగించేలా అవగాహన పెంచే చర్యలు చేపట్టాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల ఆత్మవిశ్వాసం పెంచేలా పెంచాలన్నారు. ప్రభుత్వ సంస్థల్లో తమ పిల్లలను చేర్పడంలోని ఆవశ్యకతను గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు సి.శారద, టి.సుజాత, షేక్ ఫాతిమా, షేక్.నూర్జహాన్, శ్రీలక్ష్మి అనూరాధ, తదితరులు కోరారు.

చిన్నారులకు సెల్‌ఫోన్లు ఇవ్వొద్దు..

ప్రజాశక్తి-బిట్రగుంట: చదువుతున్న పిల్లలకు సెల్‌ఫోన్ ఇవ్వడం మంచిది కాదని బోగోలు టిడిపి మండల ఎస్‌టిసెల్ నాయకులు ఆవుల సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ చదువుకునే పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వరాదని, పిల్లల చదువుపై ఏకాగ్రత తగ్గుతుందని, సెల్‌ఫోన్ బానిసలై చదువుకు దూరం అవుతున్నారని తెలిపారు. పాఠశాలకు పోకుండా క్రీడా మైదానంలో కూర్చొని పిల్లలు సెల్‌ఫోన్లు చూస్తున్నారని తల్లిదండ్రులు ఇటు, ఆధ్యాపకులు పిల్లలపై జాగ్రత్త వహించాలని తెలిపారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి మండల న్యాయ సేవా ఫిరాయి సంస్థ (లోక్ అదాలత్) ఆధ్వర్యంలో కావలి న్యాయ వాదుల హాలులో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ యూనియర్ జడ్జి ఎం.శోభ మాట్లాడుతూ "హెల్మెట్ వాడకం"పై అవగాహన కల్పించారు. సమాజంలో ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ వాడకపోవడంవల్ల రోడ్డు ప్రమాదంలో తలకు గాయాలై మరణించడం జరుగుతుందని అన్నారు. ఇదివరకు తీవ్రంగా గాయపడిన సంఘటనలో, తద్వారా రక్షణ పొందాలన్నారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మోటారు వాహనాల చట్టం హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుకాకర్, స్పెషల్ మేజిస్ట్రేట్ పి.వరసూరాం, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు కె.సురేంద్రరెడ్డి, కార్యదర్శి ఎం.ఆదయ్య, శీలం ఎండీ మెంబర్ ఎ.సాయిప్రసాద్, న్యాయవాదులు జీలం అహ్మద్ రోష్ జూల్, జి.రాజేంద్రవరప్రసాద్, మనోరమ, జె.శ్రీదేవి, జయలక్ష్మి, నరసింహా రావు, బాలూరావు, లోక్‌అదాలత్ మెంబర్ ఎం.మాలకొండయ్య, పోలీసులు, న్యాయవాదులు గుమాస్తాల సంఘం అధ్యక్షుడు నాగరాజు, సెక్రెటరీ కొండయ్య, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న సిఐటియు గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య


కావలి పురపాలక సంఘంలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. కావలి పట్టణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) జనరల్ బాడీ సమావేశం శుక్రవారం సిఐటియు కార్యాలయంలో తురక సీనయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన జనవరి, ఫిబ్రవరి నెలల హెల్త్ అలవెన్స్ గత సంవత్సరం డిసెంబర్ సమ్మె కాలపు 16 రోజుల జీతంతో పాటు డైలీ కార్మికులకు మూడు నెలల జీతాలు ఇవ్వాల్సి ఉందన్నారు. డైలీ కార్మికులకు మూడు నెలల జీతాలు రాక పోవడంతో వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్సులు, సమ్మెకాలం జీతం సుమారు ఇప్పటికీ ఏడు నెలలు అయినప్పటికీ బకాయిలు చెల్లించ లేదన్నారు. దానివల్ల కార్మిక కుటుంబాలు పలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. మున్సిపల్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకుని వెళ్లినప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు.

అంతేకాకుండా కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, పని ముట్లు, ఇవ్వటం లేదన్నారు. దాని వల్ల పనులలో కార్మికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బులు, యూనిఫారం, ఇతర వస్తువులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ సంవత్స రాలు గడచినా ఇవ్వడం లేదన్నారు. కార్మికులతో పనులు చేయించుకుంటున్నారు తప్ప, మున్సిపల్ అధికారులు కార్మికుల సమస్యలను పరిష్కరించట్లేదన్నారు. ఇది చాలా అన్యాయమని, కార్మికులకు పని భారం పెరిగిందని, సమస్యలతో సతమతం అవుతున్నారన్నారు. దానికి తోడు కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించకపోవడంతో కార్మికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా కార్మికులకు ఇవ్వాల్సిన జీతబకాయిలతో పాటు, పనిముట్లు ఇతర వస్తువులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ మేరకు ఆగస్టు 5, 6 తేదీలలో నెల్లూరులో జరగబోతున్న సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను కార్మికులంటరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బిరదల మహేష్, ఒంగోలు రమేష్, పరుసు జేమ్స్ జలదంకి బాబు, వై క్రాంతికుమార్, ఎస్.ఆనందరావు, మహిళా కార్మికులు లేటి రాజ్యలక్ష్మి, అప్పాడి జ్యోతి, పరుసు చిన్నమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి

సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డిసిహెచ్ అధికారి రమేశ్‌నాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం స్థానిక సిహెచ్‌సి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పలు గదులను ఆయన పరిశీలించి పరిశుభ్రతను పలు రికార్డులను హాజరు, రిజిస్టర్, ఒపిసేవలు పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలన్నారు. వైద్యశాలలో వైద్యులందరూ అందుబాటులో ఉన్నారని తెలిపారు. గైనకాలజిస్ట్ పంటి కంటి ఆర్థోపెటిక్ డాక్టర్లు ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. జనరల్ మెడిసిన్ చిన్నపిల్లల వైద్య నిపుణులు సర్జన్ వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వారిని త్వరలో నియమిస్తామని తెలిపారు. వైద్యశాలలో ఈసీజీ స్కానింగ్ కిడ్నీ లివర్ రక్త పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యశాలలో గుండెకు సంబంధించిన అత్యవసర సేవలు కూడా ప్రస్తుత డాక్టర్లు అందిస్తారన్నారు. ఇప్పటికే



మాట్లాడుతున్న డిసిహెచ్ అధికారి రమేశ్‌నాథ్

నలుగురు గుండె వ్యాధికి సంబంధించిన వారిని రూ.25 వేలు ఖర్చు చేసే ఇంజక్షన్‌తో కాపాడామన్నారు. పాము కాటుకు గురైన వారికి సూది మందు అన్ని రకాల మందులు సిద్ధంగా ఉన్నాయన్నారు. వైద్య సిబ్బంది వైద్యశాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతోపాటు రోగులతో మర్యాదగా నడుచుకోవాలన్నారు. స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ వైద్యశాలను తనిఖీ చేశారని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదలకు వైద్యం సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. డిప్యూటైజేషన్‌లో వెళ్లిన వారి డిప్యూటైజేషన్లు రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డిడిఒ డాక్టర్ అనూష, డాక్టర్ ఠాగూర్, వైద్యులు పాల్గొన్నారు.

వరికుంటపాడులో చిరుజల్లులు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో గురువారం నుండి వర్షపు చిరు జల్లులుగా పడుతూనే ఉంది. ఈ వర్షంతో పనులకు వెళ్లేందుకు కూలీలు, రైతులు ఇబ్బంది పడ్డారు. ఈ వర్షం సాగులో ఉన్న ఉద్యాన పంటలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని మెట్టపైర్లు సాగు చేసేందుకు దుక్కులు దున్నకాలకు ఉపయోగమని రైతులు తెలిపారు.

బండగానిపల్లి ఘాట్ రోడ్డు నిర్మించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న కాకు వెంకటయ్య

ఉదయగిరి - బండగానిపల్లి మూడు కిలోమీటర్ల ఘాట్ రోడ్డును నిర్మించాలని శాసనసభ్యులు కాకర్ల సురేష్ సాధన కమిటీ నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండగానపల్లి రహదారిపై పల్లెల ప్రజలతో ఆయన కలిసి ఆందోళన చేపట్టి ఈ సందర్భంగా మాట్లాడారు. అసంపూర్తిగా దర్శనమిస్తున్న బండగానిపల్లి ఘాట్ రోడ్డును జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలిసి సందర్శించి ప్రమాదాలకు నిలయంగా మారి విద్య, వైద్యం, అత్యవసర పరిస్థితులకు మృత్యువుగా మారిన రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. వెంటనే సంబంధిత అటవీ రెవెన్యూ అధికారులతో సంప్రదించి ఈ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళలు మార్పు చేసి విద్యుత్‌ను అందించాలన్నారు. అలాగే ఆర్‌టిసి డిఎం పల్లె ప్రాంతాలను సందర్శించి విద్యార్థులకు గ్రామస్తులకు అనుకూలంగా ఉండేలా ఆర్‌టిసి పల్లె బస్సులను నడిపే విధంగా చూడాలని కోరారు.

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి



సచివాలయ సిబ్బంది సమయ పాలనతో పాటు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి ఉండాలని ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నేలటూరు సచివాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు సచివాలయ సిబ్బంది ఉదయం 10గంటలకు సాయంత్రం 5గంటలకు బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయానుకూలంగా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సమయాభావం పాటించని వారిపై చర్యలు తప్పవు అంటూ హెచ్చరించారు. అనంతరం సచివాలయ సిబ్బంది రిజిష్టర్లను, కార్యాలయ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగూర్ బీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక బస్తాలతో తొట్టె ఏర్పాటు

ప్రజాశక్తి-అనంతసాగరం



ఇసుక తొట్టె ఏర్పాటు చేస్తున్న దృశ్యం

చెరువు దిగువ రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి దృష్టికి మండల పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత సుబ్బరాజు, నాయకులు కేత శ్రీనివాసరెడ్డి, చల్లా శివారెడ్డి తీసుకెళ్లారు. ఆనం ఆదేశాలతో చెరువు వద్దకు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు రెండు పర్యాయాలు వచ్చి పరిశీలించారు. తూముల షట్టర్లు మరమ్మతులు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆయన ఆదేశించారు. శుక్రవారం టిడిపి నాయకులు చల్లా శివారెడ్డి, కేత శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో తూముల షట్టర్ ప్రాంతంలో ఇసుక బస్తాలతో తొట్టెను ఏర్పాటు చేశారు. పదివేలకుపైగా ఇసుక బస్తాలను ఉపయోగించారు. ఆ ప్రాంతంలో నీటిని తొలగించి తూము షట్టర్లు మరమ్మతులు చేపడుతామని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-కోవూరు



విద్యార్థినికి కిట్టు అందజేస్తున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నత విద్యా ప్రమాణాలకు నిలయాలు కానున్నాయని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు బాలికల పాఠశాల, కొడవలూరు మండలం కొత్త వంగల్లు హైస్కూల్‌లో జరిగిన విద్యా కిట్లు పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజల్వన చేసి ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభావేదికపై నుంచి నేరుగా విద్యార్థినుల వద్దకు చేరుకున్న ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి స్కూలు, హాస్టళ్ళలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరెంటు పోతే చదువు కోనేందుకు ఇబ్బందిగా ఉందన్న విద్యార్థినుల సమస్యపై వెంటనే స్పందించిన ఎంఎల్ఎ సొంత నిధులతో హాస్టల్‌కు ఇన్వెర్టర్ చేసేలా సిబ్బందిని ఆదేశించారు. హాస్టల్లో ఫ్యాన్ల రిపేర్లు, బ్లాక్ బోర్డులు, తరగతి గదుల్లో పెచ్చులూడిన స్లాబ్లకు మరమ్మతులు చేసేందుకు అధికారులను ఆదేశించారు. విపిఆర్ ఫౌండేషన్ సహకారంతో సహకారంతో బాలికల పాఠశాలలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు కిట్లు పంపిణీ చేసిన అనంతరం ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి మాట్లాడారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏ అవసరం వచ్చినా ఎంఎల్ఎ అయినా తనను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సంప్రదించాలన్నారు. రాష్ట్రంలో విద్యారంగానికి పెద్దపీట వేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాచరణ రూపొందిస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టనుందన్నారు. విద్యా బోధనలో ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని కోరారు. పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే మార్గమని తల్లిదండ్రులు సైతం ఈ వాస్తవాన్ని గ్రహించి పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు. కోవూరులో జరిగిన విద్యా కిట్లు పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి రహీం, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఇంత మల్లారెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు జెట్టి రాజగోపాల్ రెడ్డి, తిరుమూర్ అశోక్ రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి ఎంపిటిసి, కొల్లారెడ్డి సునీల్‌రెడ్డి, ఎంపిటిసి యద్దలపూడి నాగరాజు, జి వి నాగరాజు ఎంపిపి పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

ఈ స్టాంప్‌లను తొలగించాలి

ప్రజాశక్తి-కావలి



నిరసన తెలుపుతున్న నాయకులు

ఈ స్టాంప్‌లను తొలగించాలని, భారత ప్రభుత్వం విడుదల చేసే స్టాంప్‌లు ఇవ్వాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. శుక్రవారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్‌డిఒ వి.కె. శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ స్టాంపును తీసుకొని వచ్చారని, దాని వల్ల ఆస్తులకు సంబంధించిన భద్రతపై ఈ స్టాంప్ పేపర్ ఒక నెలకల్లా చిరిగి పోతాయని తెలిపారు. జగన్ మోహన్‌రెడ్డి భారత ప్రభుత్వంనకు సంబంధించి రూ.100కోట్లు కట్టాల్సి వస్తుందని ఈ జెరాక్స్ పేపర్లను వారి కార్యకర్తలకు ఇచ్చి, తయారు చేసుకోమన్నారని తెలిపారు. పాత స్టాంపులనే వెంటనే పునరుద్ధరించి చంద్రబాబునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి తప్పుడు విధానాలను అరికట్టి, సమాన్య ప్రజలకు రూ.10, రూ.20, రూ.50 నుంచి రూ.100 స్టాంపులను అందించాలని తెలిపారు. ప్రజలను ఇబ్బంది పెట్టి కృత్రిమ సమస్యలను సృష్టించి పాత స్టాంపులను ఇవ్వకుండా జెరాక్స్ పత్రాలను ప్రజల ముఖాన కొట్టారని తెలిపారు. ఎస్‌సి ఎస్‌టి కాలనీలు రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రయివేటు ఫైనాన్స్ వద్ద డబ్బులు తీసుకోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బంది పడిపోయారని తెలిపారు. కాబట్టి ఈ స్టాంప్ విధానాన్ని రద్దుచేసి పాత స్టాంప్ విధానాన్ని ప్రవేశపెట్టాలని తెలిపారు. తప్పుడు విధానాలను అరికట్టాలని తెలిపారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, వెంకటరత్నం, జెడ్డా వాసు, శ్రీనివాసులు, జ్యోతి జాన్, రాజా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాఠశాలలో మందుబాబు

ప్రజాశక్తి-వరికుంటపాడు

దుత్తలూరు మండలం ఎరుకుల్లు ప్రభుత్వ పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తి పూటుగా మద్యం సేవించి అపస్మారక స్థితిలో పడి ఉన్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఉదయం పాఠశాలకు వెళ్లేసరికి ఒంటిపై చక్కా లేకుండా గుర్తు తెలియని వ్యక్తి బల్లాల మధ్య అపస్మారక స్థితిలో పడుకుని కనిపించాడు. దాంతో విద్యార్థులు భయాందోళన గురై పాఠశాలల్లోకి వెళ్లేందుకు సాహసించలేదు. వర్షం పడుతున్నప్పటికీ వర్షంలోనే బయట నిరీక్షణ చేశారు. పాఠశాలకు తాళాలు వేసి ఉంటే ఆ గుర్తు తెలియని వ్యక్తి పాఠశాలలోకి ఎలా వెళ్లాడు అనే అనుమానం నెలకొంది. ఏమైనప్పటికీ పాఠశాల ఆవరణంలో ఎవరు కూడా మత్తు పదార్థాలు సేవించకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

21న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట

జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ బిట్రగుంట, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పేదల కోసం పేదల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెం ఉన్న శ్రీ విఘ్నేశ్వర శ్రీ రామలింగేశ్వర దేవస్థానం ఆలయంలో ఆదివారం 21వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జాయింట్ సెక్రెటరీ బత్తుల రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ వారి సహకారంతో ప్రముఖ న్యూరాలజిస్ట్ వైద్యురాలు డాక్టర్ బింధుమీనన్ న్యూరాలజీ సమస్యలను పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందజేస్తారని ఈ అవకాశాన్ని బోగోలు మండల ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. వివరాల కోసం ఆలిండియా హ్యూమన్ రైట్స్ జిల్లా చీఫ్ దాసరి సునీల్ 8143522716, జాయింట్ సెక్రెటరీ బత్తుల రవిచంద్ర 9440101450 నెంబర్లు సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.



సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సంగం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన శుక్రవారం ఇన్‌ఛార్జి ఎంపిడిఒ అప్పాజీ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి రావుల లక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపిటిసి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధిపై అధికారులు శాఖల వారీగా వివరించారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తమ గ్రామ పరిధిలో ఉన్న సమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. వీధి కుక్కల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. తహశీల్దార్ రమాదేవి, అన్నీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోని అన్నారెడ్డిపాలెం హై స్కూల్‌లో విద్యార్థులకు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విద్యా కిట్ల పంపిణీ చేశారు. జ్యోతి ప్రజల్వన చేసి ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువగా రెండో నెంబర్ తూము

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



చెత్తపేరుకుపోయిన తూము

దశాబ్ద కాలంగా రైతులకు, ప్రజలకు పశు పక్షాదులకు జీవనాధారమైన రాయలనాటి చెరువులోని 2వ నెంబర్ తూము గుండా వచ్చే నీరు, మురుగు నీటి కాలువగా మారడంతో పంట పొలాల్లో పంటలు పండకుండా బీడుగా మారే పరిస్థితి నెలకొంది.

ఆత్మకూరు 2వ నెంబరు తూము కాలువ కింద ఆయకట్టు రమారమి 700 ఎకరాల విస్తీర్ణం. స్ట్రోమ్ వాటర్ కెనాల్ ఔట్‌ఫ్లో కెనాల్ ఒకటి నిర్మాణం ఈ 2వ నెంబరు పంట కాలువలో చేపట్టారు. బైపాస్ రోడ్డు నుండి సుమారు 750 మీటర్ల పొడవు 2 మీటర్ల వెడల్పుతో ఈ నిర్మాణం జరిగింది. పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో ఈ పనులను చేశారు. ఈ స్ట్రోమ్ వాటర్ కెనాల్ నిర్మాణ పనులు మధ్యలో నిలిపి వేశారు. పంట కాలువలను మురుగు నీటి కాలువలుగా మార్చేందుకు ఇరిగేషన్ అనుమతులు లేవు. ఇవి మురుగునీటి కాలువలు అని ఆత్మకూరు మున్సిపాలిటీ పరిగణించడం లేదు. ఈ పరిస్థితుల వల్ల ఆత్మకూరు చెరువు కింద 2, 3 నెంబరు తూముల కింద సాగునీరు అందక సుమారు 300 ఎకరాలు 3వ నెంబరు తూము పెద్దిరెడ్డి కాలువగా పిలువబడే కాలువ, ఆత్మకూరు, వెంకట్రావుపల్లె, నరసాపురం గ్రామాల ఆయకట్టు 700 ఎకరాలకు సాగునీరు అందడం ప్రశ్నార్థకంగా మారింది.

ఎపి రైతుసంఘం మండల ఉపాధ్యక్షులు లక్కు కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో కాలువల పూడికతీత గురించి ఇరిగేషన్ అధికారులను అడిగితే మురుగునీటి కాలువలు మున్సిపాలిటీ వారిని అడగాలన్నారు. వారిని అడిగితే మున్సిపల్ అధికారులు తమకు సంబంధం లేదని తెలిపారు.

ఇప్పటికైనా సుమారు 1000 ఎకరాల సాగునీరు అందించే రెండు మూడు తూముల కింద ఉన్న పంట కాలువలను శుభ్రం చేసి రైతులకు సాగునీరు అందించాలని ఆత్మకూరు, నెల్లూరుపాలెం, వెంకట్రావుపల్లె, నర్సాపురం రైతులు, ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో అధికారులను కోరుతున్నారు.



మొక్కులు తీర్చుకున్న ట్రస్ట్ సభ్యులు..

ప్రజాశక్తి-ఉదయగిరి : రొట్టెల పండుగ సందర్భంగా నెల్లూరు బారా సాహెబ్ దర్గాలో కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి విజయం మొక్కును కావ్య క్రిష్ణారెడ్డి చారిటబుల్ ట్రస్టు సభ్యులు సికిందర్ తీర్చుకున్నారు. శుక్రవారం నెల్లూరులో లక్షలాదిగా తరలివస్తున్న రొట్టెల పండుగ సందర్భంగా బారా సాహెబ్ దర్గాలో సికిందర్ కుటుంబ సభ్యులు మరికొందరితో ఆయన తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో ప్రజా సేవకులు మెట్ట ప్రాంత దాహార్తి తీర్చిన సేవామూర్తి కావలి ఎంఎల్ఎగా అఖండ మెజార్టీ సాధించాలన్నారు. ఎన్నికల ముందు బారాసాహెబ్ దర్గాలో ముఖ్యమని అందులో భాగంగా ఈ మొక్కను తీర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు నిర్వహించామన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తా..

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న ఎంఎలఎ కావ్య క్రిష్ణారెడ్డి

నియోజకవర్గం లోని మత్స్యకారుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఎంఎల్ఎ కార్యాలయానికి పెద్ద ఎత్తున మత్స్యకారులు విచ్చేసి, ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ సంక్రాంతి లోపు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభమవుతుందన్నారు. హార్బర్ ప్రారంభంతో పాటుమత్స్యకారులకు బోట్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. దూరప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా ఇక్కడే ఇకపై ఉపాధి లభిస్తుందన్నారు. తమిళనాడు జాలర్లు మన ప్రాంతానికి వచ్చి, మన సంపదను దోచుకుపోతున్నా, అధికారులు స్పందించడం లేదన్నారు. అధికారులను కలిసి సమస్యలు తెలుపుదామని, మన మత్స్య సంపద దోచుకెళ్లకుండా చూడాలని కోరదామన్నారు. కార్యక్రమంలో ఫిషరీస్ ఎ.డి. శ్రీనివాసులు, కావలి రూరల్ సి.ఐ. కె.శ్రీనివాసరావు, కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మత్స్యకార కాపులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

డెంగీ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మండలంలోని మురగళ్ళ గ్రామంలో జెడ్‌పి హైస్కూల్ ప్రాంగణంలో ఆత్మకూరు సబ్‌యూనిట్ ఆఫీసర్ ఎస్‌కె ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల నివారణపై గ్రూప్ మీటింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, పైలేరియా లాంటి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమ తెరల వాడకం, ఫ్రైడే- డ్రైడే గురించి అవగాహన కల్పించి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. అనంతరం నల్లపురెడ్డిపల్లి గ్రామంలో డెంగీ మాసోత్సవాల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌కె సైదా, హెల్త్ సూపర్‌వైజర్, చెంచు నాగేంద్ర హెల్త్ అసిస్టెంట్లు, రవీంద్ర, రాఘవ రాణి, ఎఎన్ఎంలు సిహెచ్ రమణమ్మ, డి.ప్రశాంతి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాలు అంకేశ్వరి, పి.లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.